# అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 175 ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ ఆదివారం 30-03-2025 పేజీలు 8 ధర రూ.2:00







## ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

### బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి



అమృత్ తెలంగాణ పత్రిక పాఠకులకు, నిర్మల్ నియోజకవర్గం రైతులకు, ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆనందాల నడుమ సంవత్సరం నడవాలని వారు ఆకాంక్షించారు. అమృత్ తెలంగాణ పత్రికలో కథనాలు పూర్తి పారదర్శకంగా ఉంటున్నాయని, మునుముందు ఇలాంటి కథనాలను ప్రచురిస్తూ ప్రజలను ప్రభుత్వాన్ని జాగృతం చేయాలని వారు ఆకాంక్షించారు.

# కోన్ బనేగా ఆదిలాబాద్ డిసిసి ప్రసిడెంట్



- గత రెండేళ్లుగా ఖాళీగా ఉన్న డిసిసి పదవి
- పదవి కోసం పలువురు సీనియర్ నాయకులు పాకులాట
- సీనియర్ నాయకులు బోరంచు శ్రీకాంత్ రెడ్డి కి అధిష్టానం డిసిసి ఇచ్చే అవకాశం

అమృత్ తెలంగాణ, ప్రతినిధి

గత 11 సంవత్సరాల ఆరు నెలలుగా అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు ఆదరణ కోల్పోతుంది. 10 ఏళ్ల టీఆర్ఎస్ పాలన తర్వాత ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఏడాదినారా గడుస్తున్న కానీ డిసిసి అధ్యక్ష పదవి నియామకంలో అధిష్టానం నిర్లక్ష్యం వహిస్తుంది. దీంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనుచర వర్గాలు నిరాశ, నిస్పృహలకు గురి అవుతున్నారు. ఇది ఇలా ఉండగా... ప్రస్తుతం కాంగ్రెస్ అధిష్టానం అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్ష పదవి నియామకానికి చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలువురు సీనియర్ నాయకులు పలువురు రాష్ట్ర మంత్రులు, ముఖ్య నాయకులు పట్టుకొని ఆ పదవి కోసం పాకులాడుతున్నారు. కానీ అధిష్టానం ఎవరికి ఇస్తుందా అని సంశ్యానికి గురిచేస్తుంది. మరోవైపు గ్రామపంచాయతీ ఎన్నికలు, జడ్పిటిసి, ఎంపీటీసీ, ఎన్నికలు మరికొన్ని నెలల్లో రానున్నాయి. ఎన్నికల సంఘం ఎప్పుడు ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తుందని అన్ని పార్టీలు ఎదురుచూస్తున్నాయి. అయితే జిల్లాలో డిసిసి అధ్యక్ష పదవిని త్వరగా నియమిస్తే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ బలోపేతం అయ్యే అవకాశాలు ఉన్నాయి. కానీ పార్టీలో సమయం లేకపోవడం వల్ల కొంతమేర పార్టీ లో అసంతృప్తి నెలకొంది. అయితే పార్టీలో సమన్వయం కుదిరితే సీనియర్ నాయకులకు పదవిని ఇస్తే కాంగ్రెస్కు భవిష్యత్తులో సత్ఫలితాలు వచ్చే అవకాశం లేకపోలేదు.

**పదవి కోసం పలువురు సీనియర్ నాయకుల పాకులాట**

గత రెండేళ్లుగా జిల్లాలో ఖాళీగా ఉన్న కాంగ్రెస్ డిసిసి పదవి భర్తీకై అధిష్టానం కసరత్తు చేస్తుంది. ఇందులో భాగంగా గత పది ఏండ్ల పైగా పార్టీలో ఉంటూ, తమ సేవలు అందించిన వారికి ఈ పదవిని ఇవ్వడానికి మగ్గు చూపుతుంది. దీంతో పదవి కోసం పలువురు నాయకులు పాకులాట ఆడుతున్నారు. పలువురు రాష్ట్ర నాయకులు, జాతీయ నాయకులు చర్చలు జరుపుతున్నారు.

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోరంచు శ్రీకాంత్ రెడ్డి కి అధిష్టానం డిసిసి పదవి ఖరారు చేసే అవకాశం**



డిసిసి పదవిని జిల్లాలో భర్తీ చేయడానికి అధిష్టానం పూనుకుంది ఇందులో భాగంగా పార్టీలో పది ఏళ్ల సీనియారిటీ ఉన్న నాయకులకు ఇవ్వాలని సమాలోచన చేస్తుంది. అయితే తాతలు, ముత్తాతలు కాలం నుండి కాంగ్రెస్లోనే కొనసాగుతున్న సీనియర్ నాయకులు డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కి ఈ పదవిని కట్టబట్టే అవకాశాలు పూర్తిగా కనబడుతున్నాయి. ఎందుకంటే తాతలు, ముత్తాతలు నుండి ఇప్పటివరకు ఎటువంటి పదవులు ఆశించకుండా నిస్వార్ధంగా పనిచేస్తూ, అందరితో సమన్వయంతో ఉంటూ, పార్టీకి సేవలు చేస్తూ వస్తున్నారు. ఇప్పటికే గతంలో ఉన్న రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ అలాగే ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఉమ్మ జిల్లా ఇన్చార్జి, మంత్రి సీతక్కను, అలాగే పలువురు ముఖ్య నాయకులను శ్రీకాంత్ రెడ్డి కలిసినట్టు తెలిసింది. అధిష్టానం సైతం శ్రీకాంత్ రెడ్డి కి డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వడానికి మక్కువ చూపుతుందని తెలుస్తుంది. దీంతో ఒకవేళ డిసిసి అధ్యక్ష పదవి శ్రీకాంత్ రెడ్డి కి పదవిని ఇస్తే జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు, అనుచర వర్గాలు సమన్వయ పరిచే అవకాశం ఉంది. అలాగే పార్టీ సైతం బలోపేతమై పూర్వవైభవాన్ని పొందే అవకాశం ఉంది.

**బొరంచు కి డిసిసి పదవి ఇవ్వాలని అనుచర వర్గాల డిమాండ్**

తండ్రి నరసయ్యతో పాటు, తాతలు, ముత్తాతల నుండి ప్రస్తుతం వరకు కాంగ్రెస్కు నిస్వార్ధంగా సేవలు అందిస్తున్న బొరంచు శ్రీకాంత్ రెడ్డి కి పదవి ఇవ్వాలని అనుషరా వర్గాలు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా ఆయనకు పదవి ఇచ్చేవరకు గత కొన్ని నెలలుగా చెప్పులు లేకుండా తిరుగుతున్నారంటే శ్రీకాంత్ రెడ్డికి ఉన్న ఆదరణ ఎంత ఉందో తెలుస్తుంది. మొత్తానికి శ్రీకాంత్ రెడ్డికి డిసిసి అధ్యక్ష పదవి ఇస్తే అదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్కు పూర్వ వైభవం వస్తుందని చర్చనీయాంశం అయింది.







## విశ్వావసూ నామ శుభాకాంక్షలు

**అమృత్ తెలంగాణ ఎడిటర్,చైర్మన్ సింగిడి అమృత్**

రాష్ట్ర ప్రజలకు, రైతులకు, అమృత్ తెలంగాణ పాఠకులకు తెలుగు ఉగాది విశ్వా వసు నామ శుభాకాంక్షలు. అమృత్ తెలంగాణ పత్రికను ఆదరిస్తూ మునుముందు మరింత ఆదరణ చూపించాలని, ప్రతినిత్యం ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిజాలను నిక్కచ్చిగా బయటకు తీసుకు రావడానికి , మీ ఆదరాభిమానాలు పొందటానికి మరింత కృషి చేస్తామని సగర్వంగా చాటిచెబుతున్నాం.



# రేణుకా సిమెంట్ ఫ్యాక్టరీ కై వడివడిగా అడుగులు

**- రామాయి వద్ద రూ.600 కోట్లతో ప్లాంట్ ఏర్పాటుకు ముమ్మరంగా సన్నాహాలు**

**- ఇప్పటికే 450 ఎకరాల భూసేకరణ పూర్తి**

**- భూ నిర్వాసితులకు తొలి ప్రాధ్యాన్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు**

**- అధునిక టెక్నాలజీతో అరునెలల్లో సిమెంట్**

**- ఉత్పత్తికి రంగం సిద్ధం**

**- ఫ్యాక్టరీ ప్రారంభమైతే నాలుగువేల కుటుంబాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో (అమృత్ తెలంగాణ)

పరిశ్రమలు లేక జీవనోపాధి కరువై ఆందోళనలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. ఆదిలాబాద్ రూరల్ మండలం రామాయి శివారులో రేణుక సిమెంట్ కంపెనీ అడ్డంకులను అధిగమించి సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇంత కాలం సిమెంట్ పరిశ్రమపై నెలకొన్న వివాదం సమసి పోవడంతో ఆదిలాబాద్ పరిసర ప్రాంతాల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతుంది. భూనిర్వాసితులకు చెల్లించాల్సిన నష్టపరిహారం, భూముల సేకరణ, ఉపాధి అవకాశాలు, అంశాల తోపాటు కొంత మంది కోర్టు ను ఆశ్రయించడంతో ఏడేళ్లుగా రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు గ్రహణం పట్టింది. అయితే అదిలాబాద్ జిల్లాలో జిన్నింగ్, ప్రెస్సింగ్ పరిశ్రమలు మూతపడటమే కాక అదిలాబాద్ సిసిఐ సిమెంట్ ఫ్యాక్టరీ మూత పడి ఇక్కడి నిరుద్యోగులు ఉపాధి అవకాశాల కోసం వలస బాట పట్టగా రేణుక సిమెంట్ ఫ్యాక్టరే కొత్తగా ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు రావడంతో కొత్త ఆశలకు జీవం పోసినట్లయింది. రామాయి వద్ద పుష్కలంగా సున్నపు రాయి, రా మెటీరియల్ ఉండటం సిమెంట్ పరిశ్రమకు అనువుగా వాతావరణ పరిస్థితులు నెలకొని ఉండటంతో రూ.600 ల కోట్ల వ్యయంతో సిమెంట్ ప్లాంట్ను ప్రారంబిచేందుకు యాజమాన్యం అవసరమైన అన్ని ఏర్పాట్లకు రంగం సిద్ధం చేసింది. భూములు కోల్పోయిన రైతులకు ఉద్యోగాలతో పాటు ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు కంపెనీ అంగీకరించడం ప్ర భుత్వం కూడ సానుకూలంగా స్పందిచండంతో రామాయివద్ద ప్లాంట్ ఏర్పాటులో భాగంగా ఇప్పటికే తమ ఆధీనంలోకి తీసుకున్న భూముల్లో పెన్సింగ్ ప్రహారి నిర్మించుకుని ప్రాజెక్టు నిర్మాణం పై దృష్టి పెట్టింది. కొత్తగా సిమెంట్ పరిశ్రమ ఏర్పడితే రామాయితోపాటు రాంపూర్, యాపల్ గూడ అడ్డగుట్ట శివారులోని భూనిర్వాసితులకు ఉపాధితో పాటు పంటలకు నష్టపరిహారం అందించేలా యాజమాన్యం చర్యలు చేపట్టింది. 104 ఎకరాల భూసేకరణ పూర్తి

ఏడేళ్ల కిందటే 2018లోనే రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు తొలి అడుగు పడింది. రామాయి శివారులో తొలి విడుతగా 42 మంది రైతులు 104 ఎకరాల భూమిని కంపెనీకి ఇచ్చి పరిహారంకోసం అగ్రిమెంట్ చేసుకున్నారు. వీరిలో 18 మంది రైతులు 54 ఎకరాల 12 గుంటలు ఇవ్వగా, విసీ వర్గానికి చెందిన 10 మంది రైతు 40 ఎకరాల 20 గుంటలు ఇచ్చారు. మిగితా వర్గాలకు చెందిన ఐదుగురు రైతులు 8ఎకరాల 35 గుంటలు కంపెనీతో ఒప్పం దం కుదుర్చుకున్నారు. అప్పట్లో మూడేళ్లలోనే ఫ్యాక్టరీ పూర్తి చేస్తామన్న రేణుక సిమెంట్ యాజమాన్యం పలు వివదాల సుడిగుండంలో చిక్కుకుని గడువు పెంచడంతో రైతులు ఆందోళన చేపట్టారు. భూములు కోల్పోయిన వారికి ఎలాంటి ఆదరణ లేకుండాపోయిందని, ఏడాదికి రెం డు పంటలు సాగు చేస్తే తమకు జీవనోపాధి లభిస్తుందని, తమ భూములు తమకే ఇవ్వాలని పట్టు బట్టారు. దీంతో అప్పట్లో మాజీ జడ్పీ చైర్పర్సన్ చిట్యాల సుహాసిని, యాపల్గూడకు చెందిన బిజేపి నాయకుడు కుంచెట్టి సంతోష్ తోపాటు వివిధ పార్టీలకు చెందిన రైతు నాయకులు ఉద్యమ బాట ఎంచుకుని రైతుల పక్షాన పోరాడారు.. అయితే రైతుల ఆందోళన తీవ్రతరం కావడంతో పోలీసు వడివడిగా రంగంలోకి దిగి ట్రాక్టర్లతో భూములు దున్నిన వారిపై కేసులు కూడ నమోదు చేశారు.

### రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు 660 ఎకరాల్లో మైనింగ్ ద్వారా ఉత్పత్తిలి

రామాయి శివారులో ఇప్పటికే రేణుకసీమెంట్ యాజమాన్యం 450 ఎకరాల భూమిని సేకరించి భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం అందించారు. తొలి కేటాగిరిలో భూ ముల ప్రాధాన్యతను బట్టి ఎకేటాగిరిలో ఎకరా లకు 9లక్షల 30 వేలు, వికేటాగిరి భూములకు రూ. రిలక్షల 20వేల చొప్పన పరిహారం అందించేలా రైతులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇక్కడ 50 సంవత్సరాలకు సరిపడ రా మెటీరియల్ సిమెంట్ ఆధారిత ముడిసరుకులు లభిస్తుందని, సున్నపు రాయి గనుల్లో పరర్యావరణానికి ఎలాం టి హాని జరకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞా నంతో ప్లాంట్ మిషనరి ఏర్పాటు చేయనున్నారు. అయితే కంపెనీ ఇచ్చే బూములకు నష్టపరిహారం గిట్టుబాటు కాదని, పరిహారం పెంచాలని సుమారు.60 మంది రైతులు కోర్టును ఆశ్రయించారు. భూ నిర్వాసితులకు ఇంటికో ఉద్యోగం గృహ నిర్మాణం,భూములు కోల్పోయిన రైతులకు ఇంటికో ఉద్యోగం గృహనిర్మాణం చేపట్టేలా కంపెనీ యాజామన్యం అంగీకరించింది. సుమారు. నాలుగువేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల నిరాశ్రయులైన వేలాది మంది కుటుంబాలకు జీవనోపాధి బాట చూపనుంది. దీంతో నిరుద్యోగుల్లో కొత్త ఆశలకు జీవం పోసినట్లయింది. నాలుగు గ్రామాల పరిధిలో అండర్ గ్రౌండింగ్ మైనింగ్ సహా యంతో ఆధునిక టెక్నాలజీతో సిమెంట్ ఉత్పత్తి పెంచేలా యాజమాన్యం భారి సన్నాహాలు చేస్తుంది. ఇప్పటికే భూసేకరణ ద్వారా సేకరించిన భూములకు తమ ఆధీనంలోకి తీసుకుని ప్రహారీ నిర్మించేలా ప్రయత్నాలు ప్రారంభించింది.

### ప్రజాభిప్రాయ సేకరణతో ప్లాంట్ నిర్మాణ ఏర్పాటుకు సమ్మతి

రెండు రోజుల క్రితం ఆదిలాబాద్ రూరల్ మండలం ప్రస్తుత సాత్నాల మండలంలోని రామాయి వద్ద 334 హెక్టార్ల విస్తీర్ణంలో సున్నపు రాయి గనుల ఏర్పాటుకు రేణుకసిమెంట్ కంపెనీ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. కొందరు నష్ట పరిహారం తక్కువగా ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేయగా వారి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగంతో పాటు ఇళ్లు నిర్మించి ఇచ్చేలా అధికారులు కంపెనీ యాజమాన్యం అంగీకారం తెలిపారు. బిఎస్ఎన్వి ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ కన్సల్టెంట్ సిబ్బంది ప్లాంట్ ఏర్పాటు లో భాగంగా సర్వే ఇతరత్రా వివరాలు సేకరించగా చర్యలు చేపట్టా రు.30 కోట్లతో ప్లాంటు ఏర్పాటు చేయనున్నారు. ప్రాజెక్టు ప్రతిపాదిత స్థలంలో పర్యావరణ పరి రక్షణతోపాటు రోడ్లపై దుమ్ము అరికటెట్టేందుకు గ్రీన్ బెల్టుఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రప్రభుత్వ పర్యావరణ అనుమతితో పాటు కేంద్ర ప్రభుత్వ అనుమతి రాగానే ప్రాజెక్టు పనులు ప్రారంభించనున్నారు.

### పిఎంఓ కు ఫిర్యాదు చేయడంతో దిగి వచ్చిన యాజమాన్యం మాజీ జడ్పీ చైర్పర్సన్ చిట్యాల సుహాసిని రేణుక సిమెంట్

ఫ్యాక్టరీ ఏర్పాటుకు రైతులతో కలిసి ఏళ్ల తరబడి చేసిన పోరాటాలు ఫలించాయి. పంట భూములుక కోల్పోయిన రైతుల తరఫున మూడు సార్లు ఎస్సీ కమిషన్ ను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో అప్పటి జిల్లాకలెక్టర్ సిక్తా పట్నాయక్ తోపాటు ప్రస్తుత కలెక్టర్ ఎస్సీకమిషన్ ఎదుట వాదనలు వినిపించాల్సి వచ్చింది. న్యాయం చేకూరక పోవడంతో ప్రధాన మంత్రి స్వయంగా ఫిర్యాదుచేశాం. దీంతో పిఎంఓ ఆఫీస్ నుంచి నోటీసులు రావడంతోనే కంపెనీ యాజమాన్యం తోపాటు అధికారులు కూడ ముందుకువచ్చి సిమెంట్ పరిశ్రమకు అంగీకారం తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణలోనూ రైతుల డిమాండ్లను అధికారులు గుర్తించి సమ్మతించారు. త్వరలోనే నిరుద్యోగుల కోసం వృత్తి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అధికార యంత్రాంగం ముందుకు రావాల్సి ఉంది. ఇది భూనిర్వాసితులతో పాటు రామాయి గ్రామస్థుల విజయం.

### ఆదిలాబాద్ ప్రజలకు సిమెంట్ ఫ్యాక్టరీ వరం కుంచెట్టి సంతోష్(యాపల్గూడ)

పరిశ్రమలు లేక ఉపాదికోల్పోయిన నిరుద్యోగులకు కొత్తగా రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ రావడం సంతోషించదగ్గవిషయం. సుమారు నాలుగువేల మంది కుటుంబాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభించనుంది. ఇక్కడ అభివృద్ధికి కూడ బాటలు పడనున్నాయి. రైతులు విలువైన భూములను భవిష్యత్తు తరాల కోసం త్యాగం చేయడం గమనార్హం. భూనిర్వాసితులకు పరిహారం తక్కువగా వచ్చిన పరిశ్రమ ఏర్పడితే అన్ని విధాల అభివృద్ధికి ఆస్కారం ఏర్పడుతుంది. అప్పట్లో ఫ్యాక్టరీ కోసం పోరాడిన రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి. స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ కూడ అందరిని కలుపుకుని పరిశ్ర పాటుపడ్డారు. ఏదిఏమైన సిమెం రావడం ఇక్కడి ప్రాంత రైతుల ము చెప్పవచ్చు




## ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

### రాష్ట్ర మాజీ మంత్రి జోగు రామన్న



రాష్ట్ర ప్రజలకు, రైతులకు, అమృత్ తెలంగాణ పాఠకులకు తెలుగు నూతన సంవత్సరాది విశ్వావసు నామ సంవత్సర శు భాకాంక్షలు. కొత్త సంవత్సరంలో సరికొత్త ఆలోచనలతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాము. ప్రారంభించిన అనతి కాలంలోనే ప్రజల హృదయాలను గెలుచుకున్న అమృత్ తెలంగాణ నూతన సంవత్సరంలో మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నాము



# జీవితాలను మార్చిన ఫ్రీ బస్సు

**రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని మహిళలు ఉపాధి అవకాశంగా మలచుకుంటున్నారు. ఉచిత ప్రయాణం ఉపాధిని ఎలా కల్పిస్తోందని అనుకుంటున్నారా ? అవును మీరు చదువుతున్నది అక్షరాల నిజం. తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఇందులో భాగంగా రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టగానే ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇది మహిళా సాధికారతకు, వారు సొంతకాళ్లపై నిలబడేందుకు ఎంతో దోహదపడుతోంది.**

హైదరాబాద్ నగరానికి సుమారు వంద కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలలో నివాసముంటున్న వారు ప్రభుత్వం ఇచ్చిన ఉచిత హామీని సద్వినియోగం చేసుకుని ఉపాధిని పొందుతున్నారు. గ్రామాలలో ఉపాధి పనులు అంతగా దొరక్కపోవడం, రెక్కాడితేనే డొక్కాడని పేద మహిళలు కొంతమంది వినూత్నంగా ఆలోచించడం మొదలు పెట్టి దానికి కార్యరూపమిచ్చారు ఉదయం తమ గ్రామాల నుంచి బయలు దేరి నగరానికి వచ్చే ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్ బస్సుల ద్వారా వీరు సిటీకి చేరుకుని శివారు ప్రాంతాలలోని ఇండ్లలో పని చేస్తున్నారు. ఇలా మధ్యాహ్నం వరకు నాలుగు నుంచి ఐదు ఇండ్లలో పనులు చేసి తిరిగి తమ ఊరికి వెళ్లిపోతూ ఇంటి పనులను చక్కదిద్దుకుంటున్నారు. కొంతమంది బస్సులలో వచ్చి అడ్డా కూలీలుగా పని చేస్తూ ఉపాధిని పొందుతున్నారు. నెలకు కనీసం ఒక్కొక్కరు పదిహేను వేల నుంచి ఇరవై వేల రూపాయల వరకు సంపాదిస్తూ కుటుంబానికి బాసటగా నిలుస్తున్నారు. ఆర్టీసీ బస్సులలో టికెట్ లేకుండా ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్గి ఉండటంతో వీరు తిరుగు ప్రయాణంలో పలు బస్సులు మారి సొంతూరికి చేరుకుంటున్నారు.

**తప్పిన ఇంటి అద్దెల బెడద...**

సొంతూళ్లలో నివాసముంటున్న మహిళలు నగరానికి ఆర్టీసీ బస్సులలో వచ్చి పనులు చక్కబె ట్టుకుని తిరిగి ఊరికి వెళ్లిపోతున్నారు. దీంతో నగరంలో ఇండ్లు అద్దెకు తీసుకునే బెడద తప్పిందని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నగరంలోనే నివాసముంటే వచ్చే సంపాదనలో సగానికి పైగా ఇంటి కిరాయిలకు ఖర్చు అయ్యే అవకాశం ఉందని, ఉచిత బస్సు ప్రయాణం పుణ్యమా అని వాటి నుంచి ఉపశమనం పొందుతున్నారు అంతే కాకుండా ఇండ్ల వద్దనే ఉంటూ పిల్లల మంచి చెడులు చూసుకునే అవకాశం ఉందని, మహిళ లకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలుపుతున్నారు

ప్రభుత్వ ఉద్యోగం చేసే మహిళలు సైతం గ్రామాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. హైదరాబాద్ వంటి మహానగరంలో ఇంటి అద్దెలు ఆకాశ న్నంటున్నాయి. కనీసం పదివేల రూపాయలు వెచ్చించనిదే సింగల్ బెడ్ రూం ఇండ్లు సైతం రావడం లేదు. దీంతో నగరానికి వీలైనంత దూరంలో తక్కువ అద్దెలకు ఇండ్లు కిరాయికి తీసుకుని అక్కడి నుంచి ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సాగిస్తున్నారు. ఉదయం బయలు దేరి సిటీకి చేరుకుని ఉద్యోగం, వ్యాపార పనులు పూర్తి చేసుకుని తిరిగి వెళ్లిపోతున్నారు. మొత్తం మీద ఉచిత ఆర్టీసీ ప్రయాణం మహిళలకు ఓ వరంగా మారింది. దీంతో వారు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించడంతో పాటు హర్షం

**కూరగాయల విక్రయాలు**



గ్రామాలలో వ్యవసాయం కలిగి ఉండి పండించిన పంటలను మార్కెట్ లో విక్రయించి కూడా ఉపాధిని పొందుతున్నారు. తమ పొలాల్లో పండించిన కూరగాయలు, పండ్లు, పాలు, పె రుగుతో పాటు నెయ్యి, తేనె తదితర గ్రామీణ ఉత్పత్తులను ఆర్టీసీ బస్సులలో నగరానికి తీసుకుని వచ్చి విక్రయాలు చేపడుతూ లాభాలు ఆర్జిస్తున్నారు. ఊర్లలో పండించిన పంటలకు అంతగా డిమాండ్ లేకపోవడం, తక్కువ ధరలకే విక్రయాలు చేపట్టాల్సి రావడంతో గతంలో గత్యంతరం లేక వారు అడిగిన ధరకే అమ్ముకునేవారు. ఇప్పుడు పరిస్థితులు మారడంతో మహిళల ఆలోచనలలో కూడా మార్పు వచ్చింది. దీంతో ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు






# నిధులొస్తేనే ఆయకట్టకు నీళ్లు



ఆదిలాబాద్ బ్యూరో, అమృత్ తెలంగాణ:

**ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టుల పూర్తికి నిధులు కేటాయిస్తున్నా సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో ఆశించిన లక్ష్యాల మీద ఆయకట్టు అందుబాటులోకి రావడం లేదు. గత సంవత్సరం 50 వేల ఎకరాలు సాగులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నా ఎకరం భూమికి కూడా నీరు అందలేదు. ఈ సంవత్సరం తిరిగి బడ్జెట్ లో అదే లక్ష్యంతో నిధులను కేటాయించారు. గత వార్షిక బడ్జెట్ లో రూ.345 కోట్లు , ఈ ఏడాది వార్షిక బడ్జెట్ లో 300 కోట్లు కేటాయించారు.**

## చేపట్టాల్సిన పనులు ఇవి

– ఆదిలాబాద్ జిల్లాలో నిర్మాణంలోని దిగువ పెన్ గంగా ప్రాజెక్టుకు ఈ బడ్జెట్ లో 179.13 కోట్లు కేటాయించారు. మేజర్ పనులు పూర్తికాగా డిస్ట్రిబ్యూటర్స్, జిల్లా కాలువల పనులు పూర్తి చేయాలి.650 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉంది.

– కొమరం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం ఆడ గ్రామ సమీపంలోని కొమరం భీం ప్రాజెక్టుకు గతేడాది బడ్జెట్ లో నిధులు కేటాయించిన విడుదల చేయలేదు. ప్రాజెక్టు పరిధిలో 46 డిస్ట్రిబ్యూటర్లు నిర్మించాలి. వీటిలో కొన్ని పూర్తికాగా మరికొన్నింటిని నిర్మించాల్సి ఉంది.

– కాగజ్ నగర్ మండలంలోని పెద్ద వాగుపై జగన్నాథ్ పూర్ ప్రాజెక్టు పరిధిలో డి 1 నుంచి 29 వరకు కాలువలను నిర్మించాల్సి ఉంది. వీటిలో డి 9 వరకు లైనింగ్ పనులు పూర్తి చేశారు

– నిర్మల్ జగిత్యాల జిల్లాలకు మేలు చేసే సదర్మాట్ ప్రాజెక్టు చివరి దశలో ఉంది. రూ.110 కోట్ల మేర అవసరం. ప్రస్తుతం 5.3 కోట్లు వెచ్చిస్తే ప్రాజెక్టు పరిధిలో పదివేల ఎకరాలకు సాగు నీటిని అందించే వీలు ఉంటుంది. జగిత్యాల జిల్లాలో 50 ఎకరాల భూసేకరణ జరగాల్సి ఉంది. అది పూర్తయితే 1.58 టీఎంసీల నీటిని నిలువచేసి ఆయకట్టుకు నీరు అందించే అవకాశం ఉంది. గోదావరిపై మొత్తం 55 గేట్లను నిర్మించారు. తాజాగా గేట్లను ఆపరేట్ చేసేందుకు అవసరమైన కంట్రోల్ రూమ్, ఉప కేంద్రం పనులు జరుగుతున్నాయి.

– ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలోని మత్తడి వాగు ప్రాజెక్టు సమీపంలో ఇంటెక్ వెల్, పంప్ హౌస్ , మోటర్లు తదితర వాటి పనుల నిర్మాణం పూర్తయింది. కాలువల నిర్మాణం కోసం మూడు కోట్ల రూపాయలు విడుదల చేస్తే మరో 1200 ఎకరాలకు సాగునీరు అందుతుంది.

### తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు

**రాష్ట్ర మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి**



రాష్ట్ర ప్రజలకు, రైతులకు, అమృత్ తెలంగాణ పాఠకులకు తెలుగు నూతన సంవత్సరాది విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు. కొత్త సంవత్సరంలో సరికొత్త ఆలోచనలతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని ఆ భగవంతుని కోరుకుం టున్నాము. ప్రారంభించిన అనతి కాలంలోనే ప్రజల హృదయాలను గెలుచుకున్న

### బడ్జెట్లో నిధుల కేటాయింపు ఇలా (రూ.కోట్లలో)

| | |
|---|---|
| చనాఖాకొరాట | 179.13 |
| కుమురంభీం | 18.95 |
| కడెం | 3.01 |
| సుద్దవాగు | 3.82 |
| గొల్లవాగు | 8.60 |
| పీపీరావు | 12.00 |
| ఎన్టీఆర్ సాగర్ | 1.00 |
| సాత్నాల | 8.52 |
| పులిమడుగు | 0.50 |
| జగన్నాథ్పూర్. | 10.70 |
| నీల్వాయి | 13.00 |
| వట్టివాగు. | 4.75 |
| త్రివేణి సంగమం. | 0.50 |
| ప్రాణహిత | 32.22 |
| మత్తడివాగు | 3.05 |










## .తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు

### అమృత్ తెలంగాణ వైస్ చైర్మన్,బ్యూరో రాములు

రాష్ట్ర ప్రజలకు, రైతులకు, అమృత్ తెలంగాణ పాఠకులకు తెలుగు నూతన సంవత్సరాది విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు. కొత్త సంవత్సరంలో సరికొత్త ఆలోచనలతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాము. ప్రారంభించిన అనతి కాలంలోనే ప్రజల హృదయాలను గెలుచుకున్న అమృత్ తెలంగాణ నూతన సంవత్సరంలో మరింత ముందుకు వెళ్లాలని

# పాపలను హరించే

# పాప హరేశ్వరుడు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎన్నెన్నో ప్రాచీన దేవాలయాలకు ప్రసిద్ధి. ఇందులో ముఖ్యమైనదిగా కదిలి పాప హరేశ్వర స్వామి దేవాలయాన్ని చెప్పవచ్చు. నిర్మల్ కేంద్రానికి 18 కిలోమీటర్ల దూరంలోని కదిలి గ్రామంలో ఈ క్షేత్రం కనిపిస్తుంది. ఈ దేవాలయానికి ఎన్నెన్నో ప్రత్యేకతలు ఉన్నాయి.

..

పురాణాల ప్రకారం పరశురాముడు ఇక్కడ తపస్సు చేసినట్లు చెబుతారు. స్త్రీ హత్య దోషం పోగొట్టుకునేందుకు 39 సార్లు మట్టితో శివలింగాన్ని ప్రతిష్టించి అర్చించినట్లు తెలుస్తోంది. పరశురాముడి భక్తికి మెచ్చి నందితో సహా ఈశ్వరుడు ప్రత్యక్షమయ్యాడు. పరశురాముడి పాపాన్ని తొలగిస్తున్నట్లు ప్రకటించారు . పరశురాముని కోరిక మేరకు పరమేశ్వరుడు ఇక్కడ వెలిశాడు. ఇక్కడకు వచ్చే భక్తుల పాపాలు దోషాలు హరిస్తానని వరం ఇచ్చారు.

అందుచేతనే ఇక్కడ స్వామిని పాప హరేశ్వరుడు అని పిలుస్తారు.





ఈ క్షేత్రాన్ని తెలంగాణ నుంచే కాకుండా కర్నాటక , మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు దర్శిస్తూ ఉంటారు.

ఇక్కడ మహిమాన్వితమైన గుండం దర్శనమిస్తుంది. ఈ గుండంలో స్నానం ఆచరించి ఇక్కడ ఉన్న భారీ వృక్షాన్ని సందర్శిస్తారు. అనంతరం పాప హరేశ్వరుడికి పూజలు చేస్తారు. శ్రావణం కార్తీక మాసాలలో పెద్ద ఎత్తున భక్తులు వస్తూ ఉంటారు. ఈ క్షేత్రంలో అన్నపూర్ణాదేవి కొలువైయుంది. అన్నపూర్ణ దేవి స్ఫూర్తికి తగినట్లుగా ఇక్కడ ప్రతిరోజు అన్నదానం చేస్తూ ఉంటారు.

ఉదయం నుంచి సాయంత్రం వరకు .. గుడికి వచ్చిన భక్తులకు లేదు అనకుండా అన్నం పెట్టి పంపిస్తారు.మహాశివరాత్రి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ఈ క్షేత్రానికి తరలి వస్తున్నారు. శివరాత్రి రోజు స్వయం భూ గా వెలిసిన శివలింగాన్ని దర్శించుకోవడం మంచిది అని చెప్తారు. అర్ధరాత్రి లింగోద్భవ కాలంలో ఇక్కడ అభిషేకాలు చేస్తారు . ఇటువంటి క్షేత్రాన్ని దర్శించినట్లయితే ఎంతో మేలు కలుగుతుంది కాబట్టి అక్కడికి వెళ్లే ప్రయత్నం చేద్దాం.



## ముందస్తు ఉగాది ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్

జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో శుక్రవారం సాయంత్రం అధికారులు ముందస్తు ఉగాది ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు, అధికారులకు ముందస్తు విశ్వావసునామ ఉగాది శు భాకాంక్షలు తెలియజేశారు. ఉగాది నూతన సంవత్సరం నుంచి రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ, అధికారులంతా జిల్లాను అన్ని రంగాలలో ముందు నిలిపేలా కృషి చేయాలన్నారు. అధికారులు ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని కలెక్టర్ కాంక్షించారు. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించారు.







## మీరు బాగుంటేనే.. సమాజం భద్రంగా ఉంటుంది..

ప్రజల శాంతి భద్రతలు కాపాడటంలో మరియు నిరంతర ప్రజా క్షేమ కోసం పాటు పడటం లో జిల్లా పోలీసు లు బాధ్యతలు నిర్వహిస్తుంటారు. ఎండనక, వాననక నిరంతరం సొంత కుటుంబ సభ్యులకు కూడా సమయం ఇవ్వక పోయిన గాని ప్రజల శాంతి భద్రతలు కోసం ఎల్లా వేళల బాధ్యతలు నిర్వహిస్తుంటే వారి ఆరోగ్యం పాడవుతుంది గ్రహించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ వారికి ఆరోగ్య భద్రత కోసం జిల్లాలో గల వైద్యది కారుతో మాట్లాడి స్వయంగా పర్యవేక్షిస్తూ జిల్లాలో పోలీసులకు ఉచితంగా మెడికల్ టెస్టు లు కోసం క్యాంప్ ను జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఏర్పాటు చేసారు. ఇందులో భాగంగా ఎస్పీ స్వీయ పర్యవేక్షణ లో జిల్లాలోని 30 సంవత్సరాల వయస్సు పై బడిన 703 మంది పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించటం జరిగింది. వైద్య పరీక్షల రిపోర్టులు వచ్చిన తర్వాత సంబంధిత డాక్టర్ల కు చూపించి తగిన మందులు ఇప్పించటం జరిగింది. ఇట్టి పరీక్షలు మరియు వైద్యసేవలు ఒక నెల రోజులపాటు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో నిర్విరామంగా జరపటం లో విశేష కృషి చేసిన డాక్టర్లకు, ఆసుపత్రి ల్యాబ్ సిబ్బంది లకు , పోలీస్ సిబ్బందికి పోలీస్ ప్రధాన కార్యాలయం లో నిర్మల్ జిల్లా ఎస్పీ సన్మానించారు. వీరందరూ వీరి వీరి రోజు వారి బాధ్యతలకు ఆటంకం కలుగకుండా




జిల్లా పోలీస్ సిబ్బంది కి వైద్య సేవలందించటం చాలా హర్షణీయం అని వీరిని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. జిల్లా ప్రజల శాంతి భద్రత లు చూడటంలో పోలీస్ సిబ్బంది వారి ఆరోగ్యం మీద ధ్యాస పెట్టలేరు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యాధికారులు నిర్మల్ జిల్లా పోలీస్ సిబ్బందికి పరీక్షలు నిర్వహించినందుకు జిల్లా పోలీస్ ల తరుపున వీరందరికీ ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ సిబ్బంది వైద్య అధికారులు కలసి పని చేయాలని తెలియజేసారు.




# ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్



రాష్ట్ర ప్రజలకు, రైతులకు, అమృత్ తెలంగాణ పాఠకులకు తెలుగు నూతన సంవత్సరాది విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు. కొత్త సంవత్సరంలో సరికొత్త ఆలోచనలతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాము. ప్రారంభించిన అనతి కాలంలోనే ప్రజల హృదయాలను గెలుచుకున్న అమృత్ తెలంగాణ నూతన సంవత్సరంలో మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నాము

# ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

## చిక్కాల దత్తు బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు అదిలాబాద్

రాష్ట్ర ప్రజలకు, రైతులకు, అమృత్ తెలంగాణ పాఠకులకు తెలుగు నూతన సంవత్సరాది విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు. కొత్త సంవత్సరంలో సరికొత్త ఆలోచనలతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాము. ప్రారంభించిన అనతి కాలంలోనే ప్రజల హృదయాలను గెలుచుకున్న అమృత్ తెలంగాణ నూతన సంవత్సరంలో మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నాము


# నిర్మల్ లో విష కోరలు..కోనోకార్పస్

నిర్మల్

నిర్మల్ పట్టణంలోని బైంసా రోడ్, ఖానాపూర్ రోడ్, అదిలాబాద్, హైదరాబాద్ రోడ్డు ఇరువైపుల డివైడరలకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కోనోకార్పస్ మొక్కలు నాటడంతో ఎంతో ప్రమాదకరం ఉందని తెలిసిన తొలగించకపోవడం శాసనసభలో సాక్షాత్ శాసనసభ స్పీకర్ ప్రభుత్వానికి ఆదేశించింది తెలిసిందే, తొలగించకుండా నిర్మల్ జిల్లా అధికారులు మాత్రం నిమ్మకు నీరెక్కినట్లు వ్యవహరించడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ఇంత ప్రమాదకరమైన మొక్కల్లో కోనోకార్పస్ ఒకటి. మాంగ్రూవ్ మొకలుగా పిలిచే వీటిని అవగాహన లేక రోడ్ల పకన, డివైడర్ల మధ్యలో విరివిగా నాటుతున్నారు.

పచ్చదనం, అందం కోసం పెంచే ఈమొక్కల వల్ల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కోనోకార్పస్ వృక్షాల పుప్పడి అత్యంత ప్రమాదకరమైనది.

ఆంధ్రప్రదేశ్ ఈ మొక్కలను సమూలంగా నిర్మూలించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అప్పట్లోనే తెలంగాణలో సైతం



మొక్కలు తొలగించాలని రిక్వెస్ట్ చేశారు. ఎక్కడ కూడా ఆదేశాలు అమలు కాకపోవడం పలు విమర్శలకు వ్యక్తం అవుతున్నాయి.

### కోనోకార్పస్ మొక్కలతోశ్వాసకోశ వ్యాధులు



కోనోకార్పస్ మొక్కల నుండి విడుదలయ్యే గాలి పీల్చినా మనుషులకు ఉదరకోశ వ్యాధులు, ముక్యంగా కొన్ని రకాల రసాయనాలు విడుదలై ఊపిరితిత్తులోని శ్లే ష్మం(మ్యుకస్) పెరిగిపోయి కఫం, దగ్గు, పీల్చుకునే శ్వాసలో ఇబ్బంది తలెత్తే అవకాశం ఉంటుంది. వైద్య పరిభాషలో దీన్ని అలర్జిటిక్ బ్రాంకైటిస్ అని బ్రాంకిల్ హైపర్ రియాక్టివిటి అని పిలుస్తారు.

ఈ మొక్కలు తొలగించాలని ప్రజల నుంచి డిమాండ్ వినిపించింది. తాజాగా తెలంగాణ శాసనసభ వేదికగా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కోనోకార్పస్ వృక్షాల ద్వారా కలిగే అనర్ధాలను ప్రభుత్వానికి వివరించారు.. గత ప్రభుత్వ హయాంలో విచ్చ ల విడిగా పెంచిన ఈ మొక్కల వల్ల ఎన్నో అనర్ధాలు ఉన్నాయని.. వీటి నుంచి వచ్చే గాలి.. వీటి వల్ల మూగజీ వాలకు కలిగే అనర్ధాల వివరించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక విజ్ఞప్తి చేస్తూ.. ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచించి



### కోనో కార్పస్ చెట్లను తొలగించండి :

తెలంగాణ శాసనసభస్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి కీలక సూచన చేశారు. రాష్ట్రంలో కోనో కార్పస్ చెట్లను తొలగించాలని ప్రభుత్వానికి సూచించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హరితహారంలో భాగంగా కోట్ల సంఖ్యలో ఈ మొక్కలు నాటారని స్పీకర్ గడ్డం ప్రసాద్ చెప్పారు. అయితే ఇవి ఆక్సిజన్ ను గ్రహించి... కార్బన్ డయాక్సైడ్ను విడుదల చేస్తాయని ఆయన తెలిపారు. హరితహారంలో కోట్లాది మొక్కలను నాటడం జరిగింది.

అందులో కోనో కార్పస్ మొక్క కూడా ఉంది. వాటికి నీళ్లు అవసరం లేదు. ఎక్కడ పెడితే అక్కడ పెరుగుతుంది. అది ఆక్సిజన్ తీసుకుని కార్బన్ డయాక్సైడ్ను వదలుతుంది. దాని మీద పిట్ట కూడా కూర్చొదు... అలాంటి చెట్లు మీరు రాష్ట్రం మొత్తం పెట్టారు. కోనో కార్పస్ చెట్లను తొలగించాలని నేను ప్రభుత్వానికి సూచిస్తున్నాను అని పేర్కొన్నారు



# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి: ఆత్రం సుగుణక్క



అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్

ఉట్నూర్: విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ అనేది తప్పనిసరని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క పేర్కొన్నారు. ఉట్నూర్ ఐటీడీఏ సూపరింటెండెంట్ జాదవ్ గోపాల్ పదవీ విరమణ సన్మాన మహోత్సవం సందర్భంగా శు క్రవారం ఉట్నూర్ లోని పీఎంఆర్సి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుగుణక్క దంపతులు హాజరయ్యారు. జాదవ్ గోపాల్ దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ ఐటీడీఏ ఏవో గా జాదవ్ గోపాల్ తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతో పనిచేసేవారని,సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ కార్యాలయానికి వచ్చే ఆదివాసీ, గిరిజనులతో కలుపుగోలుగా ఉంటూ సమస్యలు తెలుసుకునే వారని గుర్తు చేశారు.


# ఉగాది శుభాకాంక్షలు

## నిర్మల్ డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు

రాష్ట్ర ప్రజలకు, రైతులకు, అమృత్ తెలంగాణ పాఠకులకు తెలుగు నూతన సంవత్సరాది విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు. కొత్త సంవత్సరంలో సరికొత్త ఆలోచనలతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాము. ప్రారంభించిన అనతి కాలంలోనే ప్రజల హృదయాలను గెలుచుకున్న అమృత్ తెలంగాణ నూతన సంవత్సరంలో మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నాము






# ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

అడ్డి భోజరెడ్డి డిసిసిబి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా చైర్మెన్ శుభాకాంక్షలు

రాష్ట్ర ప్రజలకు, రైతులకు, అమృత్ తెలంగాణ పాఠకులకు తెలుగు నూతన సంవత్సరాది విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు. కొత్త సంవత్సరంలో సరికొత్త ఆలోచనలతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాము. ప్రారంభించిన అనతి కాలంలోనే ప్రజల హృదయాలను గెలుచుకున్న అమృత్ తెలంగాణ నూతన సంవత్సరంలో మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నాము

# ఏసీబీకి పట్టుబడిన మాస్ మీడియా అధికారి

ఆదిలాబాద్ అమృత్ తెలంగాణ

వేళల్లో జీతాలు ఉన్నా కూడా కొందరు ఆఫీసర్లు లంచాలకు అలవాటు పడి లంచాలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సంవత్సరకాల వ్యాధిలో దాదాపు ఆరుగురు వివిధ శాఖలకు సంబంధించిన ఆఫీసర్లు లంచాలు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడినారు. శుక్రవారం లంచం తీసుకుంటూ మాస్ మీడియా అధికారి రవిశంకర్ ఏసీబీకి పట్టుబడినారు. వివరాల్లోకి వెళితే.. ఆదిలాబాద్ జిల్లాలోని గుడిహత్నూర్ మండలం మన్నూరు గ్రామంలో ఇటీవల ఓ మైనర్ బాలిక అబార్షన్ విషయంలో తన మెడికల్ నుంచే మందులు సరఫరా అయ్యాయని అనుమానాలు వ్యక్తం చేస్తూ స్థానికంగా ఉన్న ఓ మెడికల్ షాపును జిల్లా మాస్ మీడియా అధికారి గురువారం తనిఖీ చేస్తూ సీల్ చేశారు. కాగా ఈ మెడికల్ షాపును తిరిగి ఓపెన్ చేయాలంటే తనకు రూ. 30 వేలు కావాలని బాధితుడిని లంచం అడిగినట్లు అధికారులు తెలియజేశారు. బాధితుడు ఫిర్యాదు మేరకు రూ.30 వేల లంచం తీసుకుంటూ ఉండగా సదరు మాస్ మీడియా జిల్లా అధికారి రవిశంకర్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్టు ఏసీబీ అధికారులు తెలియజేశారు



# ఇక సన్నబియ్యమే!..

- ఉగాది నుంచి పంపిణీకి అధికారులు ఏర్పాట్లు
- పేర్లు డిలీట్ అయిన వారికి ఇంకా అందని కార్డులు
- ప్రజాపాలన రేషన్ జాబితాలో పేర్లు వచ్చినా అందని సరుకులు

నిర్మల్ అమృత్ తెలంగాణ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సన్నబియ్యం పంపిణీకి రంగం సిద్ధమైంది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. నిర్మల్ జిల్లాల్లోని 412 రేషన్ షాప్ ల ద్వారా 2,08,606 లక్షల రేషన్ కార్డ్ దారులు కాగా జిల్లాల మొత్తం రెండు లక్షల 8 866 కార్డు లబ్ధిదారులు ఉన్నారు. ఏఎఫ్ఎస్సీ 12827 మంది , ఎఫ్ ఎస్సీ కాటుదారులు 1,95,747మంది ఏఏపి కాటుదారులు 32 మంది ఉన్నారు. జిల్లాలో 39,95,745 కిలోల సన్న బియ్యం అవసరం కానున్నాయి. ఇప్పటికే రేషన్ షాపు లకు సన్నబియ్యం వచ్చేశాయి. వీటిని ఉగాది రోజు నుంచే పంపిణీ చేయనున్నారు. కార్డులో ఉన్న ప్రతీవ్యక్తికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ జరగనుంది.నిర్మల్ జిల్లా లో గతంలోనూ ఇవే కార్డుల మీద ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ఉచిత బియ్యం పంపిణీ చేసింది. కానీ... వాటిని జిల్లాలో వీరంతా అర్హులైనా.. ఇంతవరకు రేషన్కార్డులు అందలేదు. అయితే దరఖాస్తు చేసుకున్న అర్హులకు ఏప్రిల్ లో అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అలాగే, జనవరి 26 సందర్భంగా నిర్వహించిన ఆరుగ్యారెంటీల అమలు కోసం పైలెట్ ప్రాజెక్టు కింద కొందరు లబ్ధిదారులను అధికారులు రేషన్ జాబితాలో ఎంపిక చేశారు. వీరికి నెలనెలా సరుకులు వస్తాయనుకున్నా.. నేటికీ ఎలాంటి సరుకులు అందడం లేదు. ఉగాది నుంచైనా కార్డులు పనిచే స్తాయా? లేదా? అన్న సందిగ్ధంలో లబ్ధిదారులు ఉన్నారు.లబ్బిదారులు పూర్తిస్థాయిలో వినియోగించు కోలేదు. బియ్యం దొడ్డుగా ఉన్న కారణంతో వాటిని హోటళ్లు, వ్యాపారులకు విక్రయించేవారు. ఇవే బియ్యాన్ని సదరు వ్యాపారులు పాలిష్ చేసి సన్న బియ్యంగా మార్చి అమ్ముకునేవారు. ఇకపై బియ్యాన్ని



లబ్ధిదారులే వినియోగించుకునేలా.. పకడ్బందీగా సన్నబియ్యం పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పంతో ఉంది. రేషన్ కార్డులందని, డిలీట్ అయిన వారి కష్టాలు.. కొందరు లబ్ధిదారులకు ఇంకా రేషన్ కార్డులు అందలేదు. వీరంతా గతేడాది ప్రజాపాలన, మీసేవా,ప్రజావాణి, ఇటీవల మరోసారి ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్నారు. ఇంతకాలం రేషన్ బియ్యాన్ని కొని మహారాష్ట్రకు సారంగాపూర్ మండల్ స్వర్ణ మీదుగా బైంసా బ్రోకర్ దోడ్డు బియ్యం తరలించేవారు.

జిల్లాలోని ప్రతీ గ్రామం, పట్టణాలలో ఇంటింటికీ మోపడ్ బండ్లపై తిరుగుతూ రేషన్ బియ్యం సేకరించే వారికి ఇకపై మునపటి స్థాయిలో దందాలు జరగకపోవచ్చు. వీరు అక్కడ వాటిని ప్రాసెస్, పాలిష్ చేసి కేజీ రూ.50 చొప్పున విక్రయిస్తారు. సారంగాపూర్ మండలం స్వర్ణ గ్రామం మీదుగా మహారాష్ట్రలోని అప్పారావుపేట మీదుగా ఎగుమతి చేస్తున్నారంటే వీరి దందా ఏస్థాయిలో నడిచేదో అర్థంచేసుకోవచ్చు. సన్నబియ్యం సరఫరా నేపథ్యంలోవీరి దందా బంద్ అయ్యేనా? లేక రూట్ మారుస్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది.

కొత్తగా పెళ్లిళ్లు చేసుకున్న వారికి నిరాశే

కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయని, కొత్తగా పెళ్లి చేసుకున్ని, కొత్త రేషన్ కోసం అప్లై చేసుకుని డిలీట్ చేసుకున్న వారికి నిరాశే మిగిలింది. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన మళ్లీ విచారణ పేరుతో నిలిపివేయడం కొత్త వాటికి సన్న బియ్యం ఇవ్వకపోవడం నిరాశగానే మిగిలింది.















Printed, published and owned by SIGIDI AMRUTH .D.NO: 184C. Hold housing board colony -504309, Adilabad District, Telangana, CELL 9849973404,Email :singidianruth404@ gmail.com